RNI NO .TGTEL/25/A4366

తెలుగుగళం కథనం ప్రచురణ "స్పందించిన ముఖ్యమంత్రి"




మైనారిటీ యువ మహిళకు దక్కిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం"

5 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :73 మంగళవారం 17ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## రాజకీయాల్లోకి శశికళ రీఎంట్రీ

### నెచ్చెలి జయంతి రోజున పార్టీ ప్రకటన?



2 లో

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అన్నాడీఎంకే మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సన్నిహితురాలు వి.కె. శశికళ గత వారం ప్రారంభించిన తన అనుచరులతో సమావేశాలను ఈ వారం కూడా కొనసాగించనున్నారు. కొత్త రాజకీయ పార్టీ పెట్టేందుకే ఆమె వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ది హిందూ లో పేర్కొన్న దాని ప్రకారం.. 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం తన పర్గం వ్యూహాన్ని ఖరారు చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశమని ఆమె అనుచరులు తెలిపారు. ఫిబ్రవరి 18, 2026 వరకు సమావేశాలు నిర్వహించాలని శశికళ నిర్ణయించుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే అయిన ఆమె అనుచరుడు వెల్లడించారు. జయలలిత జయంతి (ఫిబ్రవరి 24)కు ముందే పార్టీ పెట్టడంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆమె వర్గం పేర్కొంటోంది.

శశికళతో జరుగుతున్న చర్చల ఉద్దేశాన్ని వివరించిన ఆమె మద్దతుదారుడు.. 2021లో చేసినట్లుగా ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండకూడదని తమ వర్గం భావిస్తున్నట్లు తెలిపారు. ఎం.జి. రామచంద్రన్, జయలలిత సిద్ధాంతాల ప్రకారం పార్టీ వ్యవహారాలు సాగడం లేదని, అందుకే ఎన్నికల బరిలోకి దిగుతూ తమ ఉనికిని చాటుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

## ఆర్టీజీఎస్‌ను సందర్శించిన బిల్ గేట్స్..

### పలు అంశాలపై ఆరా



2 లో

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏపీ పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్.. సచివాలయంలో RTGS ను సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరును పరిశీలించారు.సంజీవనితో ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెరుగుతాయని సీఎం చంద్రబాబు బిల్ గేట్స్ కు వివరించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని, అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారాన్ని సేకరిస్తున్నామని సీఎం వివరించారు.

## సీల్డ్ కవర్‌లో మారిన వైస్ చైర్మన్ అభ్యర్థి పేరు




2 లో

## ఇంట్లో 4 రోజులుగా మృతదేహంతో ఓ కుటుంబం..




2 లో

## కెమికల్ ఫ్యాక్టరీలో ఘోర అగ్నిప్రమాదం..

ఏడుగురు కార్మికులు సజీవ దహనం



2 లో

## హైదరాబాద్ కమిషనరేట్‌లో భారీ కుదుపు




2 లో

## ఆర్టీసీపై 'మహాలక్ష్మి' భారం.. ఏడాది రాయితీ ఒక్కనెలకే?



2 లో

## పరీక్షల పేరుతో వేధింపులు.. రోడ్డెక్కిన విద్యార్థులు




2 లో

## 2014 నుంచి భద్రత విషయంలో స్వర్ణయుగం నడుస్తోంది



2 లో




# రైతులకు డిజిటల్ భరోసా

### రేవంత్ రెడ్డి సర్కార్ కీలక అడుగు

- ఆర్గానిక్ పేరుతో నకిలీ ఉత్పత్తులకు చెక్ పెట్టే కొత్త యాప్
- రైతుల ఆదాయం పెంచే దిశగా ఆర్గానిక్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం
- 50 వేల ఎకరాల్లో ఆర్గానిక్ విప్లవం - 10 వేల మంది రైతుల సాగు
- టీఎస్ఎస్‌వోసీఏ ఆధ్వర్యంలో ధ్రువీకరణ, రిజిస్ట్రేషన్
- వినియోగదారులకు నమ్మకం -రైతులకు న్యాయం చేసే ఆర్గానిక్ యాప్
- రైతుల ఉత్పత్తులకు న్యాయమైన ధర దక్కేలా డిజిటల్ ప్లాట్‌ఫామ్
- ఆర్గానిక్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మిగతా 2 లో

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొంతకాలంగా ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తులు ఉపయోగిస్తున్నారు.. కొంతకాలంగా విక్రాలు కూడా పెరిగాయి. ఇదే క్రమంలో ఆర్గానిక్ పేరుతో నకిలీవి కూడా మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.. అసలు ఏదో, నకిలీవి ఏవో తెలియడం లేదు.. రైతులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఓ యాప్‌ను తీసుకొస్తోంది. త్వరలోనే ఆర్గానిక్ యాప్‌ను సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నారు.

## కోరి కాల్పుల కేసులో పురోగతి

- హర్యానాలో ఒక నిందితుడు అరెస్ట్
- ఉత్తరప్రదేశ్ ముఠా ప్లాన్ బహిర్గతం
- 3 నెలల ముందే రెక్కీ
- రూ.6 లక్షల దోపిడీ, కాల్పులు
- పాతబస్తీ వ్యక్తి అరెస్ట్



2 లో

## కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీ కైవసం

- బీఆర్ఎస్ దూరంతో లైన్ క్లియర్
- 34 ఓట్లతో కొలగాని విజయం
- డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు
- బండి సంజయ్ ఆశయం సఫలం
- 66లో 30 సీట్లు బీజేపీకి



2 లో

## అస్సాం కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ

### ఎన్నికల వేళ మాజీ పీసీసీ చీఫ్ భూపేన్ బోరా రాజీనామా!



2 లో

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత భూపేన్ కుమార్ బోరా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీకి ఈ రోజు ఉదయం 8 గంటలకు రాజీనామా చేస్తూ లేక పంపానని అందులో పూర్తి వివరాలు పొందుపరిచానని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముంగిట కీలక వ్యూహకర్తగా ఉన్న నాయకుడు ఇలా అర్థాంతరంగా వైదొలగడం అస్సాంలో కాంగ్రెస్ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది.

తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు పంపిన బోరా, అందులో పార్టీ అధిష్టానం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పార్టీ నాయకత్వం తనను పూర్తిగా "నిర్లక్ష్యం" చేస్తోందని, రాష్ట్ర స్థాయిలో తనకు దక్కాల్సిన కనీస గౌరవం, ప్రాధాన్యత లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2021 నుంచి 2025 వరకు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన తనకు, గత ఏడాది గౌరవ్ గొగోయ్‌ను ఆ పదవిలో నియమించినప్పటి నుండి ప్రాధాన్యత తగ్గడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

## మత స్వేచ్ఛ Vs రాజ్యాంగ నైతికత

### శబరిమల వివాదం కేసులో సుప్రీంకోర్టు బిగ్ అప్‌డేట్



2 లో

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారతదేశంలో ఉన్న ప్రముక పుణ్యక్షేత్రాల్లో కేరళలో ఉన్న శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఒకటి. అయితే ఈ ఆలయంలో మహిళలకు ప్రశేవం గతం కొద్ది సంవత్సరాల కింద భారీ చర్చ జరిగడంతో పాటు వివాదం నెలకొన్ని సుప్రీం కోర్టుకు చేరిన విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపుతున్న శబరిమల ఆలయ ప్రవేశం, మతపరమైన స్వేచ్ఛకు సంబంధించిన కీలక రాజ్యాంగపరమైన అంశాలపై సుప్రీంకోర్టులో విచారణకు ముహూర్తం ఖరారైంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వివాదంపై ఏప్రిల్ 7, 2026 (మంగళవారం) ఉదయం 10:30 గంటలకు తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణను ప్రారంభించనుంది. కేవలం శబరిమల అంశమే కాకుండా, వివిధ మత విశ్వాసాలకు సంబంధించిన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ నైతికత, మతపరమైన ఆచారాల మధ్య ఉన్న సంబంధంపై కోర్టు విస్తృత స్థాయిలో చర్చించనుంది. ఈ విచారణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 7 నుండి 9 వరకు రివ్యూ పిటిషన్లకు మద్దతు ఇచ్చే పక్షాల వాదనలు వింటారు.

# హైదరాబాద్ కమిషనరేట్‌లో భారీ కుదుపు..

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): పరిపాలనా సౌలభ్యం కోసం పోలీసు శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 63 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఫిబ్రవరి 14న జరిగిన పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డ్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆదివారం రాత్రి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన వారిలో చాలామంది కీలక పోలీస్ స్టేషన్లకు స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. మరికొందరు స్పెషల్ బ్రాంచ్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాలకు బదిలీ అయ్యారు. అందులో టి.రాంబాబు స్పెషల్ బ్రాంచ్ నుంచి చార్మినార్ ఎస్‌హెచ్‌వోగా, యు. శ్రీనివాసులు రెడ్డి సైఫాబాద్ ఎస్‌హెచ్‌వో నుంచి జూబ్లీహిల్స్ ఎస్‌హెచ్‌వోగా, ఎ.సీతయ్య ఫలక్‌నుమా ఎస్‌హెచ్‌వో నుంచి సైఫాబాద్ ఎస్‌హెచ్‌వోగా, ఎస్.కోటేశ్వర్ రావు ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ నుంచి ఛత్రినాక ఎస్‌హెచ్‌వోగా ఎన్.మోహన్ రావు ఛత్రినాక ట్రాఫిక్ నుంచి అఫ్జల్‌గంజ్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు.

తక్షణమే రిలీవ్ అవ్వాలని ఆదేశాలు..

ఇక వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఇన్‌స్పెక్టర్లతో పాటు మరికొంతమందికి స్పెషల్ బ్రాంచ్‌లో పోస్టింగ్‌లు ఇచ్చారు. వారిలో కె.శ్రీనివాసులు, కె.ఆదిరెడ్డి, కె.చంద్రశేఖర్, సిహెచ్. పరశురామ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ విభాగానికి కె.నారాయణ రెడ్డి, యు.చంద్రశేఖర్‌లు బదిలీ అయ్యారు. షీ టీమ్ బాధ్యతలు టి.వంశీ కృష్ణ రావుకు అప్పగించారు. భరోసా సెంటర్ బాధ్యతలను పల్లె పద్మకు కేటాయించారు. బదిలీ అయిన అధికారులందరినీ తక్షణమే విధుల్లోంచి రిలీవ్ చేయాలని, వారు వెంటనే తమకు కేటాయించిన కొత్త పోస్టింగ్‌లలో రిపోర్ట్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేసి, నివేదిక సమర్పించాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.



GOVERNMENT OF TELANGANA
(POLICE DEPARTMENT)

Office of the Commissioner of Police Hyderabad City.

D.O.No.2391/2026
No. HCP/E5/17/2026

Date:15.02.2026.

ORDER

Sub:- Hyderabad City Police – Establishment – Transfers and postings of Inspectors of Police – Orders – Issued – Regarding.
<<>>

The Police Establishment Board of Hyderabad City Police met on 14th February, 2026 and the following transfers and postings of the Inspectors of Police are ordered on administrative grounds with immediate effect.

| Sl. No. | Name Sri/Smt | Present place of working | Now posted to |
|---|---|---|---|
| 1. | T. Rambabu | Special Branch | SHO Charminar PS |
| 2. | V. Ramakrishna | Special Branch | SHO Chilkalguda PS |
| 3. | B. Lakshmi Narayana Reddy | Special Branch | SHO PahadiShareef PS |
| 4. | P.Rukmini | Special Branch | SHO Asif Nagar Tr.PS |
| 5. | G. Rajgopal Reddy | Special Branch | SHO Musheerabad PS |
| 6. | D. Nagesh | Special Branch | WSW |
| 7. | P. Venkatagiri | Special Branch | CTC |
| 8. | T. Sreenath Reddy | Waiting at CP Office | Special Branch |
| 9. | K.Srinivasulu | SHO Sanathnagar PS | Special Branch |
| 10. | K.Adi Reddy | Task Force Charminar Zone | Special Branch |
| 11. | K. Chandra Shekar | Task Force Secunderabad Zone | Special Branch |
| 12. | Ch.Parashuram | Waiting at CP Office | Special Branch |
| 13. | Ch. Suresh Babu | AHTU | Special Branch |
| 14. | Seetha Ramulu | Waiting at CP Office | Special Branch |
| 15. | K. Venkateshwar Reddy | SHO Jubilee Hills PS | Special Branch |
| 16. | B. Anudeep | SHO Chilkalguda PS | Special Branch |
| 17. | P.Raghunath Rao | Waiting at CP office | Special Branch |
| 18. | S. Surender | Waiting at CP Office | Special Branch |
| 19. | K.MadhuLatha | Juvenile Bureau Unit | Investigation monitoring cell |
| 20. | B.Dhanalaxmi | SHE Team stands posted to SHO Musheerabad | Investigation monitoring cell |
| 21. | N. Mohan Rao | SHO Chatrinaka Tr.PS | SHO Afzalgunj PS |
| 22. | Mujeeb Ur Rahman | Traffic Branch | SHO Mirchowk PS |
| 23. | S. Koteshwar Rao | SHO Asifnagar Tr.PS | SHO Chatrinaka PS |
| 24. | K. Narasimha | SHO Sultan Bazar PS | SHO Dabeerpura PS |
| 25. | G. Naresh | PCR Jubilee Hills Zone | SHO Sultan Bazar PS |
| 26. | M. Mahesh | Waiting at CP Office | SHO Osmania University PS |
| 27. | N. Karunakar | DI IS Sadan | SHO Bhavani Nagar PS |
| 28. | E. NarsimhaNaik | DI Bhavani Nagar PS | DI Goshamahal PS |
| 29. | K.Nagendra Prasad Varma | SHO ChatrinakaPS | AI Goshamahal Tr.PS |
| 30. | M. Srinivasulu | Waiting at CP Office | AI Panjagutta Tr.PS |
| 31. | M. BalaSwamy | SHO Bhavani Nagar PS | DI Khairatabad PS |
| 32. | N. Lenin Babu | DI KamatipuraPS | DI Osmania University PS |
| 33. | B. Abhilash | Attached at CAR HQ | DI Narayanaguda PS |
| 34. | R. Krishna Murthy Naidu | Traffic Admin att. to Governor of TG as Pilot | DI Chatrinaka PS |
| 35. | N. Saidaiah | Waiting at CP Office | DI Mirchowk PS |
| 36. | B. Sai Prakash Goud | Waiting at CP Office | DI I.S. Sadan PS |
| 37. | DharmireddyGiri | DI Narayanaguda PS | DI Malakpet PS |
| 38. | Chitti Burra | Waiting at CP Office | Traffic Admin |
| 39. | Hussain Dheeravath | Waiting at CP Office | Traffic Branch |
| 40. | K. Narayana Reddy | Waiting at CP Office | Cyber Crimes |
| 41. | U. Chandra Sekhar | Task Force Secunderabad Zone | Cyber Crimes |
| 42. | G. Rambabu | Waiting at CP Office | CCS, DD |
| 43. | J. Bhaskar | Waiting at CP Office | CCS, DD |
| 44. | G. Daniel Shanti Kumar | H-NEW | IT Cell |
| 45. | Palle Padma | Waiting at CP Office | Bharosa Center |
| 46. | T. Vamshi Krishna Rao | Waiting at CP Office | SHE Team |
| 47. | B. Venkataiah @ BittuVenkat | Waiting at CP Office | H-NEW |
| 48. | Nunavath Ravi | SHO Afzalgunj PS | Juvenile Bureau Unit |
| 49. | R. Raghunath | Waiting at CP Office | AHTU |
| 50. | D. NanuNaik | SHO DabeerpuraPS | CSW |
| 51. | B. Narsimulu | Waiting at CP Office | Investigation Monitoring Cell |
| 52. | D. Bikshapathi | Waiting at CP Office | Main PCR |
| 53. | G. Srinivas | Waiting at CP Office | Main PCR |
| 54. | N. Ranjith Kumar Goud | Task Force Khairatabad Zone | Anti-Food Adulteration Team |
| 55. | A. Purender Reddy | DI Warasiguda | Investigation Monitoring Cell |
| 56. | M.Appala Naidu | SHO Osmania University PS | PCR Secunderabad Zone |
| 57. | SunithaSurve | Waiting at CP Office | PCR Jubilee Hills Zone |
| 58. | S. Santosham | Waiting at CP Office | SHO Chatrinaka Tr.PS |
| 59. | D. Ashok | Waiting at CP Office | SHO Sanathnagar PS |
| 60. | E. Jangaiah | Traffic Branch | SHO Falaknuma PS |
| 61. | D.Narsing Rao | Att to CAR HQ | CCRB |
| 62. | A. Seethaiah | SHO Falaknuma | SHO Saifabad PS |
| 63. | U. Srinivasulu Reddy | SHO Saifabad PS | SHO Jubilee Hills PS |

The concerned Officers are directed to relieve the above individuals immediately with instructions to report at their new place of postings and report compliance.

15/2/2026
Commissioner of Police, Hyderabad City.

To
The above individuals.
(Through the concerned officers).
Copy forwarded for information and necessary action to:
1. All the Addl. Commissioners of Police, Hyderabad
2. All the Joint Commissioners of Police, Hyderabad
3. The Dy. Commissioners of Police, Hyderabad.
4. The concerned Asst. Commissioners of Police, Hyderabad
5. The concerned Inspectors of Police, Hyderabad
6. The Inspector of Police, IT Cell, & E-office, HO.
7. The Chief Accounts Officer & Asst. Accounts Officer, Head Office.
8. The Jr. Accounts Officer, Pay Bills Section, HO.
9. The Sr. A.O. SC-Section, H.O.
10. The Office Superintendent, B and SR Sections, HO.
11. The PAs to C.P., Addl.CP, (Law & Order) & DCP, (Admn.)
Copy to the Addl. DG Multi Zone-II, Hyderabad.
Copy to stock file.

## 2014 నుంచి భద్రత విషయంలో స్వర్ణయుగం నడుస్తోంది

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): 2014 నుంచి 2026 వరకు దేశ అంతర్గత భద్రతకు స్వర్ణయుగంగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "2014కి ముందు 3-4 దశాబ్దాలుగా మూడు సమస్యలు మన అంతర్గత భద్రతకు తీవ్రమైన సవాలుగా నిలిచాయి. కాశ్మీర్ ప్రాంతం, మొత్తం ఈశాన్య ప్రాంతం. పదకొండు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. అయితే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్, ఈశాన్య, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో హింసను 80 శాతం తగ్గించడంలో మేము విజయం సాధించామని మీకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. 2026 మార్చి 31 నాటికి మొత్తం దేశాన్ని మావోయిస్టు హింస నుంచి విముక్తి చేయడంలో విజయం సాధిస్తామని నేను దేశ ప్రజలకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాను.." అని అమిత్ అన్నారు.

ఈ సందర్భంగా పోలీసులు కవాతును నిర్వహించారు. ఢిల్లీ పోలీసుల అత్యుత్తమ మార్చింగ్ బృందం, స్వాట్ బృందం, డాగ్ స్క్వాడ్, బ్యాండ్ బృందం, మోటార్ సైకిల్ రైడర్లు, పీసీఆర్ యూనిట్లు, అనేక ఇతర ప్రత్యేక బృందాలు సమన్వయంతో కూడిన మార్చ్ పాస్ట్‌ను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని అమిత్ షా వీక్షించారు.

# రైతులకు డిజిటల్ భరోసా
# రేవంత్ రెడ్డి సర్కార్ కీలక అడుగు

మొదటి పేజీ తరువాయి

రైతులు వారి ఉత్పత్తులతో ఆదాయం పెంచుకునేందుకు ఈయాప్ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. సాగును ప్రోత్సహించేందుకు రాయితీలూ ఇవ్వనుంది.

తెలంగాణలో 50వేల ఎకరాల్లో 10వేలమంది వరకు రైతులు ఆర్గానిక్ వ్యసాయం చేస్తున్నారు. వరితో పాటుగా కూరగాయలు, నూనె గింజలు, పప్పుధాన్యాలు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు పండ్ల తోటలు కూడా సాగు చేస్తున్నారు. రైతులు ఈ ఆర్గానిక్ సాగు కోసం ఎలాంటి పురుగుల మందు, ఎరువులు, ఇతర కెమికల్స్ ఉపయోగించరు. కేవలం జీవ పదార్థాలతో పంటల్ని సాగు చేస్తారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేయాలో తెలియని పరిస్థితి. వీరు షాపులు, షాపింగ్ మాల్స్, షాపులకు ఈ ఉత్పత్తుల్ని పంపిస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తుల్ని పెద్దగా ఎగుమతి కూడా చేయడం లేదు.

ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తులకు 2015లో టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. లైసెన్స్ వచ్చిన తర్వాత లేబుల్స్‌తో ఈ ఉత్పత్తుల్ని విక్రయించాల్సి ఉంటుంది. అయితే తెలంగాణలో 200 సంస్థలు లైసెన్సులు తీసుకున్నాయి. రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే చాలామంది రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం లేదు. కొందరు రైతులు వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్యను వివరించారు. తాము నకిలీ ఉత్పత్తుల కారణంగా నష్టపోతున్నామని మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పెషల్‌గా యాప్ తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ క్రమంలో యాప్‌ను సిద్ధం చేస్తున్నారు.

టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) యాప్ ద్వారా సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ మేరకు రాష్ట్రంలో ఏ రైతు, ఏ పంట సాగు చేస్తున్నారో, ఎక్కడ సాగు చేస్తున్నారో, ఆ ఉత్పత్తులు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో వివరాలు అందుబాటులో ఉంటాయి. రైతుల సమాచారం (అడ్రస్, మొబైల్ నంబర్, ఫోటోలు, వీడియోలు) నమోదు చేస్తారు. ఈ యాప్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన యాప్‌ను కనెక్ట్ చేస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తులు కొనుగోలు చేయడం.. ఎగమతుల సంస్థల వివరాలు కూడా ఉంటాయి. ఉత్పత్తులకు సంబందించిన వివరాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి.

## చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన మున్సిపాలిటీలు ఇవే



న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణలో మేయర్, చైర్మన్ ఎన్నికల సరవత్తరంగా సాగాయి. పలు చోట్ల ఉద్రిక్తల నడుమ ఈ ఎన్నికలు జరుగగా మరికొన్ని చోట్ల వివిధ కారణాలతో వాయిదా పడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపల్ కార్పొరేషన్లకు చైర్మన్, వైస్ చైర్మన్, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల కోసం సోమవారం ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 11 మున్సిపాలిటీల్లో ఈ ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, కేతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు మున్సిపాలిటీలలో ఎన్నిక పోస్ట్ పోన్ అయినట్లు తెలిపారు. ఈ ఎన్నికలు నేడు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కోఠి కాల్పుల కేసులో పురోగతి

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మహానగరంలో అత్యంత రద్దీ ప్రాంతమైన కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద కేరళ వ్యాపారిపై కాల్పులు జరిపి నగదు దోచుకున్న కేసులో తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరిని పోలీసులు హర్యానా లో చాకచక్యంగా పట్టుకున్నారు. అతడు ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు పరారీలో ఉన్న మరో దుండగుడి కోసం పోలీసులు ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. అయితే, విచారణలో భాగంగా సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ ముఠా గత 3 నెలల నుంచే ఈ భారీ దోపిడీకి ప్రణాళిక రచించినట్లుగా వెల్లడైంది. బాధితుడి కదలికలపై నిఘా ఉంచి, ఏ సమయంలో నగదు డిపాజిట్ చేస్తాడనే అంశంపై వీరు ముందే రెక్కీ నిర్వహించారు. కాగా, కేరళకు చెందిన వస్త్ర వ్యాపారి రిన్షద్, వ్యాపార నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి నాంపల్లి లో ఉంటున్నారు. జనవరి 31న ఉదయం సుమారు 7 గంటల సమయంలో కోఠిలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఏటీఎం వద్ద రూ.6 లక్షల నగదు డిపాజిట్ చేసేందుకు వెళ్లగా, దుండగులు అతడిపై 2 రౌండ్లు కాల్పులు జరిపారు. బుల్లెట్ కాలికి తగలడంతో గాయపడిన రిన్షద్ నుంచి నగదు బ్యాగును, ఆయన స్కూటీని లాక్కొని నిందితులు పరారయ్యారు. అయితే, ఈ ముఠాకు హైదరాబాద్‌లో ఆశ్రయం కల్పించి, దోపిడీకి సహకరించిన పాతబస్తీకి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీ కైవసం

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): గత నాలుగు రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెర దించుతూ కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 66 స్థానాలకు గాను 30 కార్పోరేటర్లను గెలుచుకున్న బీజేపీ మొదటి నుంచి మేయర్ రేసులో కొనసాగింది. మధ్యలో మంత్రి పొన్నం ప్రభాకర్ తాము కూడా రేసులో ఉన్నామంటూ ప్రకటించడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే కాంగ్రెస్, ఎంఐఎం, స్వతంత్రులతో కలిపి ఆ పార్టీకీ బలం లేకపోవడంతో బీఆర్ఎస్ మద్దతు అనివార్యం అయింది.

కానీ చివరి నిమిషంలో బీఆర్ఎస్ పార్టీ మేయర్ ఎన్నికకు దూరంగా ఉంటామని ప్రకటించడంతో బీజేపీ లైన్ క్లియర్ అయింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 69 ఓట్లు ఉండగా.. బీజేపీ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్ కు 34 ఓట్ల మద్దతు లభించింది. దీంతో ఆయన కరీంనగర్ మేయర్ అభ్యర్థిగా ఎన్నుకోబడ్డారు. అలాగే డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు గెలిచారు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశయం నెరవేరి.. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా రెపరెపలాడింది.

# సీల్డ్ కవర్‌లో మారిన వైస్ చైర్మన్ అభ్యర్థి పేరు
# కేటీఆర్ ఇలాకాలో రచ్చరచ్చ




న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇవాళ జరిగిన మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించిన పేరుకు, సీల్డ్ కవర్‌లో వచ్చిన పేరుకు మధ్య పొంతన లేకపోవడంతో పార్టీ శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కోసం పార్టీ సీనియర్ నాయకుడు బుర్రా నారాయణ పేరును కేటీఆర్ స్వయంగా ఇటీవలే ఖరారు చేసి ప్రకటించారు. దీంతో ఆయన అనుచరులు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

అయితే, ప్రమాణ స్వీకార సమయానికి వచ్చిన సీల్డ్ కవర్‌ను అధికారులు విప్పగా.. అందులో చైర్మన్‌గా కళా చక్రపాణి, వైస్ చైర్మన్‌గా సందీప్ పేరు ఉండటంతో అందరూ అవాక్కయ్యారు. అయితే, తమ నాయకుడి పేరును వైస్ చైర్మన్‌గా ప్రకటించి తీరా ఎన్నిక సమయంలో మార్చడంపై బుర్రా నారాయణ వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇంట్లో 4 రోజులుగా మృతదేహంతో ఓ కుటుంబం..
## డోర్ తీయమని అడిగితే!?

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీలోని శ్రీ సాయి భరద్వాజ్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న శైలజ(45) శుక్రవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ రాందేవ్ రావు ఆసుపత్రిలో మృతి చెందింది. మృత దేహాన్ని అపార్ట్మెంట్ కు తీసుకు వచ్చిన కుటుంబ సభ్యులు తమ ఫ్లాట్ లో తీసుకు వెళ్ళి లోపలి నుంచి లాక్ చేసుకున్నారు. ఆదివారం రాత్రి ఫ్లాట్ నుంచి దుర్గంధం వస్తుండటం కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి పోలీసులు వచ్చి తలుపులు తీయమని అడిగిన ఫ్లాట్ లో ఉన్న వాళ్ళు తలుపు తీయలేదు, ఐస్ బాక్స్ లో పెట్టుకున్నాము మేము.. ఇబ్బంది ఏంటి ఉదయం అంత క్లియర్ చేస్తామంటూ లోపల నుంచి సమాధానం ఇచ్చారు. దీంతో పోలీసులు వెళ్లిపోయారు. కాలనీ మొత్తం దుర్గంధం వ్యాప్తి చెందడంతో కాలనీ వాసులందరూ ఆందోళన చెందుతున్నారు.

# ఆర్టీజీఎస్‌ను సందర్శించిన బిల్ గేట్స్..
# పలు అంశాలపై ఆరా

అలాగే కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్నామని తెలిపారు. కాగా.. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ అడగ్గా.. అందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వాడుతున్నామని, దాని ద్వారానే ల్యాండ్ రికార్డుల్ని భద్రపరుస్తున్నామని అధికారులు వివరించారు. క్యూఆర్ కోడ్ విధానంతో పారదర్శక చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. డేటాలేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్రపాలనలో పౌర సేవలను మరింత సుభలతరం చేయడం బాగుందని బిల్ గేట్స్ ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే పన్ను వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్ టెస్టుల వివరాలను ఎలా నమోదు చేస్తారో అధికారులు ఆయనకు వివరించారు. రాష్ట్రంలో డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ ఖర్చుకే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందని బిల్ గేట్స్ సూచించారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణ తీరును సీఎం చంద్రబాబు బిల్ గేట్స్ కు వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ అభినందించారు.

# మత స్వేచ్ఛ Vs రాజ్యాంగ నైతికత..
## శబరిమల వివాదం కేసులో సుప్రీంకోర్టు బిగ్ అప్‌డేట్

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఏప్రిల్ 14 నుండి 16 వరకు ఆ పిటిషన్లను వ్యతిరేకించే పక్షాల వాదనలు జరుగుతాయి. ఏప్రిల్ 21న తుది వాదనలు, ఏప్రిల్ 22న అమికుస్ క్యూరీ సమర్పణలతో విచారణ ముగుస్తుంది. ఈ సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని, వాదనలు సమర్పించే కౌన్సిల్స్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ విచారణలో కేంద్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్లకే మద్దతు ఇస్తుండటం గమనార్హం. 2018లో అన్ని వయసుల మహిళలకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ అప్పటి రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఇప్పుడు మళ్ళీ సవాలు చేస్తున్నారు. మరోవైపు, ఒరిజినల్ రిట్ పిటిషనర్లు పాత తీర్పునే సమర్థించాలని కోరుతున్నారు. మత స్వేచ్ఛ, సమానత్వానికి సంబంధించిన రాజ్యాంగ పరిధిని ఈ తీర్పు తేల్చనుండటంతో దేశవ్యాప్తంగా ఈ ఏప్రిల్ విచారణలపై ఉత్కంఠ నెలకొంది.

# కెమికల్ ఫ్యాక్టరీలో ఘోర అగ్నిప్రమాదం..
# ఏడుగురు కార్మికులు సజీవ దహనం

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ఘోర ప్రమాదంలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. ఈ విషాద సంఘటన రాజస్థాన్‌లోని ఖైర్తాల్-తిజారా జిల్లా భివాడి పారిశ్రామిక ప్రాంతంలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం స్థానికంగా రసాయన కర్మాగారంలో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు క్షణాల్లో ఫ్యాక్టరీ అంతటా వ్యాపించడంతో లోపల పనిచేస్తున్న కార్మికులు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ భయంకరమైన ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది భారీ యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకున్నారు.

మంటలను అదుపు చేసేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఇప్పటివరకు ఏడుగురి మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయా, రసాయనాలు నిల్వ ఉంచిన చోట ఏదైనా పొరపాటు జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉండగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అస్సాం కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ
## ఎన్నికల వేళ మాజీ పీసీసీ చీఫ్ భూపేన్ బోరా రాజీనామా!

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత భూపేన్ కుమార్ బోరా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీకి ఈ రోజు ఉదయం 8 గంటలకు రాజీనామా చేస్తూ లేక పంపానని అందులో పూర్తి వివరాలు పొందుపరిచానని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముంగిట కీలక వ్యూహకర్తగా ఉన్న నాయకుడు ఇలా అర్థాంతరంగా వైదొలగడం అస్సాంలో కాంగ్రెస్ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది.

తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు పంపిన బోరా, అందులో పార్టీ అధిష్టానం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పార్టీ నాయకత్వం తనను పూర్తిగా "నిర్లక్ష్యం" చేస్తోందని, రాష్ట్ర స్థాయిలో తనకు దక్కాల్సిన కనీస గౌరవం, ప్రాధాన్యత లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2021 నుంచి 2025 వరకు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన తనకు, గత ఏడాది గౌరవ్ గొగోయ్‌ను ఆ పదవిలో నియమించినప్పటి నుండి ప్రాధాన్యత తగ్గడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

రెండు సార్లు శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉన్న భూపేన్ బోరా రాజీనామా, అస్సాం కాంగ్రెస్ కేడర్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీని ఐక్యం చేయాల్సిన సమయంలో, మాజీ అధ్యక్షుడే ప్రాధాన్యత లేదనే కారణంతో బయటకు వెళ్లడం ప్రత్యర్థి పార్టీలకు బలమైన అస్త్రంగా మారనుంది. ఈ పరిణామం అస్సాం రాజకీయాల్లో కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే ఆయన బీజేపీలో చేరతారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఇదే నిజమైతే కాంగ్రెస్ పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## పరీక్షల పేరుతో వేధింపులు.. రోడ్డెక్కిన విద్యార్థులు

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం రోడ్డెక్కిన ఆందోళన దిగారు. పరీక్షల పేరుతో ప్రిన్సిపాల్ తమను వేధింపులకు గురి చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. పాఠశాలలో గత కొన్ని రోజులుగా తిన్న ప్లేట్ కడగాలన్న మంచినీటి లేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ప్రిన్సిపాల్ స్థానికంగా ఉందని.. రోజూ స్కూల్ కు ఆలస్యంగా వస్తోందని.. వచ్చిన తమ సమస్యలను పట్టించుకోదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజకీయాల్లోకి శశికళ రీఎంట్రీ..
# నెచ్చెలి జయంతి రోజున పార్టీ ప్రకటన?

మొదటి పేజీ తరువాయి

మరోఏడాదిపాటు అనర్హత

2017 ఫిబ్రవరిలో అవినీతి కేసులో శశికళకు నాలుగేళ్ల జైలు శిక్ష పడింది. దాంతో ఆమె ఎన్నికల్లో పోటీ చేయడంపై అనర్హత కొనసాగుతోంది. ఈ అనర్హత కాలం వచ్చే ఏడాది ప్రారంభంలో ముగియనుంది. సో.. ఈసారి ఆమె స్వయంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. 2018లో ఆమె మేనల్లుడు టి.టి.వి. దినకరన్ 'అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం' పార్టీని స్థాపించారు. ఆ సమయంలో బెంగళూరు జైలులో శిక్ష అనుభవిస్తున్న శశికళను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తరువాత దినకరన్ స్వయంగా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టేందుకు శశికళ న్యాయపోరాటం కొనసాగిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం దినకరన్ ద్రావిడ ప్రధాన పార్టీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి మాత్రం శశికళ, అలాగే మాజీ సమన్వయకర్త పన్నీర్ సెల్వంలను తమ కూటమిలో చేర్చుకునేందుకు నిరాకరించారు.

తమ వర్గం ఎన్నికల రంగప్రవేశం వల్ల అన్నాడీఎంకే, దాని మిత్రపక్షాల అవకాశాలపై ప్రభావం ఉంటుందా అనే ప్రశ్నకు బదులిచ్చారు. తిరువల్లూరు జిల్లాలో గత ఎన్నికల్లో అన్నాడీఎంకే, దాని మిత్రపక్షాలు 10 నియోజకవర్గాల్లోనూ గణనీయ ఓట్ల తేడాతో ఓడిపోయాయని గుర్తు చేశారు. పార్టీ బలహీనపడిందనే విషయాన్ని ఇది స్పష్టంగా చూపుతుందని, ఈ పరిస్థితిని సరిచేయడానికే తమ వర్గం ఎన్నికల్లో పాల్గొనాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీపై 'మహాలక్ష్మి' భారం..

న్యూస్ డెస్క్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీజీఎస్ ఆర్టీసీపై ఉచిత, రాయితీ ప్రయాణాలు భారంగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకంతో పోలిస్తే దశాబ్దాలుగా అందుతున్న ఇతర రాయితీల వాటా కేవలం 10శాతం కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. నెలకు సమారు రూ.390 కోట్ల మేర ఆర్థిక భారాన్ని రాయితీ ప్రయాణాలకు సర్కారు ఖర్చు చేస్తున్నది. గతంలో ఏడాదికే రూ.404 కోట్ల మేర రాయితీ ప్రయాణాలు కల్పిస్తుండగా.. ఇప్పుడు అది దాదాపు నెల రోజుల్లోనే దాటిపోతున్నది.

ఆర్టీసీపై సబ్సిడీ భారం (2024-25)

| విభాగం | ఆర్థిక భారం |
|---|---|
| విద్యార్థులు | రూ.161.44 కోట్లు |
| దివ్యాంగులు | రూ.182.35 కోట్లు |
| జర్నలిస్టులు | రూ.51.97 కోట్లు |
| సమరయోధులు | రూ.0.49 కోట్లు |
| ప్రజాప్రతినిధులు, ఇతరులు | రూ.2.25 కోట్లు |
| పోలీసు అమరవీరులు | రూ.0.67 కోట్లు |
| కిడ్నీ వ్యాధిగ్రస్తులు | రూ.3.54 కోట్లు |
| ఎన్జీవోలు | రూ.1.45 కోట్లు |
| మొత్తం | రూ.404.16 కోట్లు |


మహాలక్ష్మి రూ.8,578 కోట్లు: రాష్ట్రంలో 2023 డిసెంబర్ 9న ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం (మహాలక్ష్మి) రికార్డు స్థాయి గణాంకాలను నమోదు చేసింది. 2025 డిసెంబర్ 14 నాటికి (దాదాపు రెండేళ్లలో) మహిళలు రూ.8,578.07 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారు. సగటున నెలకు రూ.357 కోట్ల భారం కేవలం ఈ ఒక్క పథకం ద్వారానే ఆర్టీసీపై పడుతున్నది.

ప్రశ్నార్థకంగా ఆర్టీసీ మనుగడ?: ఉచిత ప్రయాణాలకు సంబంధించిన బకాయిలను ప్రతినెలా ఆర్టీసీకి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కానీ నిధులు విడుదల చేస్తున్నా అవి కేవలం నిర్వహణకే సరిపోతున్నాయని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. సంస్థను బలోపేతం చేయకపోతే భవిష్యత్‌లో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

- చైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా నీల రాజమ్మ ఎన్నిక
- మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ
- చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను భారీ గజ మాలతో సత్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 16: నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత కూడా పెరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడంతో ఘనపూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డప్పు చప్పుల్లు, డిజే పాటలు, బాణాసంచా పేలుళ్ళ మధ్య జై కాంగ్రెస్ నినాదాలతో ఘనపూర్ పట్టణ కేంద్రం మారుమోగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్యకర్తలు డ్యాన్స్ చేస్తుండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారిని ఉత్సాహ పరిచారు.చైర్మన్ గా ఎన్నికన 13వార్డు అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన నీల రాజమ్మ మరియు కౌన్సిలర్లను భారీ గజ మాలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారితోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. ఈ పదవులతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధిపై మా బాధ్యత కూడా పెరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ప్రతీ వార్డుకు 2కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.అలాగే వార్డుకు 50ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తానని తెలిపారు. నూతనంగా గెలిచిన కౌన్సిలర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.కౌన్సిలర్లు మీమీ వార్డులలో సమస్యలు గుర్తించాలని త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

## చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ గా నేతావత్ శిభారాణి ఎన్నిక
## మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భారీ విజయోత్సవ ర్యాలీ
## చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు





తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి16: వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించినారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంతటా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు..అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. 6వార్డులో ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేపట్టిన కౌన్సిలర్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నేతావాత్ శిభారాణిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. కొంతమంది వ్యక్తులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడి అసత్య ప్రచారాలు నిర్వహించినా ప్రజలు వాటిని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేశామనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాము ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. వర్ధన్నపేట కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయూబ్లకు, అలాగే మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు శ్రమించి వర్ధన్నపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్ ఎస్ పి కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు



తల్లాడ గళం న్యూస్: తల్లాడ స్థానిక మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కార్యాలయాన్ని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నారుగూడెం గోపాలపేట తల్లాడ నరసరావుపేట అంజనాపురం గాంధీనగర్ తండా వెంకటగిరి రైతులు సిరిపురం తెలగారం మేజర్లకు నీళ్లు విడుదల చేయాలని ఎండుతున్న పంటలను కాపాడాలని కార్యాలయాన్ని ముట్టడించారు అధికారుల నిర్లక్ష్య సమాధానంతో ఆగ్రహించిన రైతులు ధర్నా నిర్వహించి కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలియజేశారు ఎన్ఎస్పి ఈ ఈ కల్లూరు గారిని రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి చరవాణిలో సంప్రదించగా రెండు గంటల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి మిర్చి ఇతర పంటలు అధిక వర్షాలకు చీడపీడలకు నష్టపోయిన రైతులు ఆదుకుంటుందనుకున్నా ధాన్యం పంట అధికారుల నిర్లక్ష్య వైఖరితో నీళ్లు అందక పంట కీలక దశలో నీరు అందకపోవటంతో నష్టానికి గురయ్యే పరిస్థితి ఉందని వెంటనే సంబంధిత అధికారులు అందరూ పర్యవేక్షించే రైతులకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులను అధిక సంఖ్యలో సమీకరించి చివరి ఎకరం వరకు నీళ్లు ఇచ్చే వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు మోహన్ రావు సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు రైతులు పులి కృష్ణయ్య గుండ్ల నాగయ్య శనక్కాయల పేద నరసింహ రావు ఏగుపాటి హనుమంతరావు పాలవెల్లి ప్రసాద్ సాయిని ప్రకాష్ రావు అనుములు కృష్ణయ్య దగ్గుల భద్రారెడ్డి హరీష్ రెడ్డి బోడ లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు

# వైరా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం

## చైర్మన్‌గా డాక్టర్ కాపా చంద్రకళ , వైస్ చైర్మన్‌గా (కట్ల సంతోష్)



వైరా,ఫిబ్రవరి16(తెలుగుగళం)న్యూస్: గత కొద్దిరోజులుగా ఖమ్మంజిల్లా వైరా మున్సిపాలిటీ లో నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైరా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీలోని 20 వార్డులకు చెందిన కౌన్సిలర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని, నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ కాపా చంద్రకళ.. వైస్ చైర్మన్ అభ్యర్థిగా కట్ల సంతోష్ ను ఎన్నుకోవడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మోడెం ఉమేష్ గౌడ్



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన రైతు కొంకాల మీనారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు,స్థానిక మాజీ సర్పంచ్ మోడెం ఉమేష్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ, రైతు మీనారెడ్డి మరణం బాధాకరమని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం తమ వంతు సహాయంగా రూ.2000 ఆర్థిక చేయూతను కుటుంబానికి అందజేశారు.ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గండి తిరుపతి గౌడ్, రూపురెడ్డి లింగారెడ్డి, గోగుల అశోక్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, కట్ల రాజిరెడ్డి, కట్ల చంద్రారెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా బుర్ర కొమురయ్య గౌడ్ ఎన్నిక

## వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకారం






తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి మున్సిపాలిటీకి కొత్త చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ బుర్ర కొమురయ్య గౌడ్ ఎన్నికయ్యారు.అదే విధంగా వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సభ్యుల మద్దతుతో బుర్ర కొమురయ్య గౌడ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు.అనంతరం అధికారిక ప్రకటన వెలువడగా,నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు సభ్యులు, పార్టీ నాయకులు, మద్దతుదారులు అభినందనలు తెలిపారు.కార్యాలయ ప్రాంగణంలో శుభాకాంక్షల వెల్లువ నెలకొంది.ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రాధాన్యతతో పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శక పరిపాలన అందిస్తూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ చైర్మన్‌తో సమన్వయంగా పనిచేసి పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మాట్లాడుతూ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.పట్టణ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కొత్త నాయకత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందనే ఆశాభావం వ్యక్తమైంది.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు

**జెండా ఊపి బస్సు ప్రారంభించినజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ (సమగ్ర శిక్ష) ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు జిల్లా విద్యాశాఖ తరఫున బయలుదేరిన విద్యార్థుల బస్సును సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు వివిధ మండలాల నుండి మొత్తం 26 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు,7 మంది తల్లిదండ్రులు బయలుదేరారు. జిల్లా తరఫున పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, జిల్లా సమీకృత విద్య కోఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్యామల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, మరియు ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ దళపతులు ప్రమాణ స్వీకారం"-ఓటర్ల తీర్పును శిరసా వహిస్తాం"

## నాడు మేము అభివృద్ధి చేశాం: కూసంపూడి మహేష్(మాజీ మున్సిపల్ చైర్మన్)











సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి16(తెలుగుగళం)న్యూస్: ఈ నెల 11 న జరిగిన పురపోరులో 13 న జరిగిన కౌంటింగ్ లో సత్తుపల్లి పట్టణ ఓటర్లు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని గులాబీ దళపతులు(బిఆర్ఎస్) నుండి గెలుపొందిన వార్డు కౌన్సిలర్లు మీడియా వద్ద స్పష్టం చేశారు. సత్తుపల్లి పట్టణ సమగ్రాభివృద్ధికి నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అనేక నిధులను తెచ్చి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని,మన ఊరు మన బడి కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మరమత్తులు చేయించామని,నూతన హంగులతో మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించామని,సీసీ రోడ్లు,త్రాగునీరు,వీధిదీపాలు,సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించామని, గ్రంథాలయం నిర్మించామని,పట్టణంలో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇచ్చామని,దోభిఘాట్,శాదీఖాన,క్రిస్టియన్ భవన్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. నీలాద్రి అర్బన్ పార్కు ఏర్పాటుకు నాడే ఆమోద ముద్ర వేశామని మాజీ చైర్మన్,ప్రస్తుత 14 వార్డు కౌన్సిలర్ కూసంపూడి మహేష్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయశీలోని సమావేశ మందిరంలో జరిగిన నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం లో కూసంపూడి మహేష్,20 వార్డు నుండి బెల్లంకొండ రాము,02 వార్డు నుండి వీరపనేని బాబీ రాధిక,17 వార్డు నుండి కొత్తూరు తులసీ ఉమామహేశ్వరరావు,11 వార్డు నుండి జాన్ మహ్మద్ మీర్జా,12 వార్డు నుండి జొన్నలగడ్డ లత లు ప్రమాణ స్వీకారం చేశారు. వారికి కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్,మున్సిపల్ కమీషనర్ కె.నరసింహా లు పుష్పగుచ్చాలు ఇచ్చి గౌరవించారు.

# పంపు ఆపరేటర్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన వేళ

**15 ఏళ్లకు అదృష్టం కలిసొచ్చిన వేళ కౌన్సిలర్ గా మారే**

**సత్తుపల్లి మున్సిపల్ 9 వ వార్డు లో అనూహ్య పరిణామం**



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి16 (తెలుగుగళం)న్యూస్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలవేళ సత్తుపల్లి మున్సిపల్ లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సత్తుపల్లి మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఖరారులో భాగంగా తొమ్మిదో వార్డు ఎస్టి జనరల్ కు రిజర్వేషన్ ఖరారు కావడంతో సత్తుపల్లి మున్సిపాలిటీలో 9వ వార్డులో గత 15 ఏళ్లుగా పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్న జగన్నాథం శ్రీనివాసరావు పేరును ఖరారు. దీంతో అదే సామాజిక వర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన పూజల రవి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగన్నాథ శ్రీనివాసరావు భారీ మెజార్టీతో (250ఓట్లు) గెలుపొందగా సోమవారం మున్సిపాలిటీలో పని చేసే పంప్ ఆపరేటర్ కౌన్సిలర్గా ప్రమాణస్వీకారం చేయడం పట్ల మున్సిపల్ లో పనిచేసే సహాయ సిబ్బంది, మున్సిపల్ ఉన్నత అధికారులు ఉద్యోగులు సిబ్బంది అరసం వ్యక్తం చేశారు. మున్సిపల్ లో పంప్ ఆపరేటర్ గా పనిచేసే జగన్నాథ శ్రీనివాసరావుకు కౌన్సిలర్ గా అవకాశం తగ్గటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ సోమవారం జరిగిన ప్రమాణస్వీకారంలో మున్సిపల్ ఉద్యోగులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. తమ తోటి ఉద్యోగి ప్రజాసేవలో మరింత మందికి ప్రజాసేవ చేయటం పట్ల మున్సిపల్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, మున్సిపల్ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచిన జగన్నాథం శ్రీనివాసరావును ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.


# మరిపెడ మునిసిపల్ చైర్‌పర్సన్‌గా వీసరపు ప్రగతిశ్రీపాల్ రెడ్డి

**వైస్ చైర్మన్‌గా కాలం సునీత రవీందర్ రెడ్డి**

**15 వార్డుల్లో 9 గెలిచి కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ**

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహం**





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కాలం సునీత రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మరిపెడ మున్సిపాలిటీలోని మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 9 వార్డులను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. దీంతో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్‌కు లాంఛనప్రాయంగా మారింది. సమావేశం ప్రారంభంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పరోక్ష పద్ధతిలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మరిపెడ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు, కాంగ్రెస్ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్లాల్,అంబరీష,ఆఫ్జల్,అబ్బుర్భ్, సురేందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గంధసిరి బిక్షపతి గౌడ్,గుండగని వెంకన్న గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు

**ప్రమాణ స్వీకారం నిబంధనలకు అనుగుణంగా పూర్తి**





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఐడీఓసి కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ప్రజాస్వామ్య పద్ధతులకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియను అధికారులు పకడ్బందీగా పూర్తి చేశారు. కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మరియు సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించబడినట్లు వారు పేర్కొన్నారు. అన్ని దశల్లో ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంతో ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని తెలిపారు. ఆర్డీఓ హరికృష్ణ ఎన్నికైన కౌన్సిలర్లతో రాజ్యాంగ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల నిర్వహణ సాఫీగా సాగడంతో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రక్రియ పూర్తి కావడం గమనార్హం. జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి, ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారుల కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడియం శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

# “మహిళాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం”





సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి 16 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ ఏర్పడి నాటి నుంచి ఇప్పటికీ వరకు మైనారిటీ వర్గానికి సముచితమైన స్థానం ఎవరు కల్పించలేదు. గత పదేళ్ల పాలనలో మరియు బీఆర్ఎస్ కూడా అవకాశం ఇవ్వలేదు. అధికారం వచ్చిన వెంటనే తమ శైలిని మారిపోతున్న ఈ కాలపు నేతలలా కాకుండా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తమ వెంట అన్ని కష్టకాలంలో నిలబడిన ఎండీ కమల్ పాషా దంపతులను గుర్తు పెట్టుకొని ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మహిళలకు అవకాశం కల్పించారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. మొట్టమొదటి సారిగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మెన్ మరియు వైస్ చైర్మన్ లు పదవులలో మహిళలు ఉండడం గమనార్హం.

# సత్తుపల్లి వైస్ చైర్మన్ గా బొంతు సుమలత”

**03 వార్డులో 270 ఓట్లతో కౌన్సిలర్ గా ఆమె గెలుపు”**



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి 16 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గా పట్టణంలోని 03 వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి 270 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బొంతు సుమలత వేణు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా వేదికగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి దయానంద్ లు తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించారని,ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. వైస్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు ప్రజా రంజక పాలన అందిస్తానని రాగద్వేషాలకు పోకుండా అందరితో కలివిడిగా ఉంటూ సుపరిపాలన అందిస్తానని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి చల్లగుళ్ల నరసింహారావు,కమాల్ పాషా, కౌన్సిలర్ లు కర్నాటి విజయకుమారి వెంకటనారాయణరెడ్డి,మందపాటి ప్రభాకర్ రెడ్డి,శరత్ చంద్ర,జగన్నాథం శ్రీను, దుధిపాళ్ల రాంబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్ ఎస్ పి కార్యాలయాన్ని రైతుసంఘం ఆధ్వర్యంలో ముట్టడించిన రైతులు"

## దిగొచ్చిన అధికారులు"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి16(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కార్యాలయాన్ని తెలంగాణ రైతుసంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నారుగూడెం,గోపాలపేట, తల్లాడ,నరసరావుపేట, అంజనాపురం,గాంధీనగర్ తండా,వెంకటగిరి రైతులు సిరిపురం,తెలగారం మేజర్లకు నీళ్లు విడుదల చేయాలని, ఎండుతున్న పంటలను కాపాడాలని దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ కార్యాలయాన్ని ముట్టడించారు.అధికారుల నిర్లక్ష్య సమాధానంతో ఆగ్రహించిన రైతులు ధర్నా నిర్వహించి కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఎన్ఎస్పి ఈ. ఈ. కల్లూరు ని రైతుసంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి చరవాణిలో సంప్రదించగా రెండు గంటల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి,మిర్చి ఇతర పంటలు అధిక వర్షాలకు చీడపీడలకు నష్టపోయిన రైతులు ఆదుకుంటుందనుకున్నా ధాన్యం పంట అధికారుల నిర్లక్ష్య వైఖరితో నీళు అందక పంట కీలక దశలో నీరు అందకపోవటంతో నష్టానికి గురయ్యే పరిస్థితి ఉందని వెంటనే సంబంధిత అధికారులు అందరూ పర్యవేక్షించే రైతులకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులను అధిక సంఖ్యలో సమీకరించి చివరి ఎకరం వరకు నీళ్లు ఇచ్చే వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: రైతు సంఘం నాయకులు,మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, రైతులు: పులి కృష్ణయ్య, గుండ్ల నాగయ్య,శనక్కాయల పెద్ద నరసింహారావు, ఏగుపాటి హనుమంతరావు, పాలవెల్లి ప్రసాద్,సాయిని ప్రకాష్ రావు,అనుములు కృష్ణయ్య,దగ్గుల భద్రారెడ్డి, హరీష్ రెడ్డి,బోడ లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ గా నేతావత్ శిభారాణి ఎన్నిక

మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భారీ విజయోత్సవ ర్యాలీ

చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట మున్సిపాలిటీ కైవసం చేసుకునే విధంగా కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు

అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



తెలుగు గళం న్యూస్ వరంగల్/వర్ధన్నపేట ఫిబ్రవరి 16: వర్ధన్నపేట మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంతటా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.6 వార్డులో ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేపట్టిన కౌన్సిలర్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ....వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నేతావాత్ శిభారాణిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.కొంతమంది వ్యక్తులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడి అసత్య ప్రచారాలు నిర్వహించినా ప్రజలు వాటిని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేశామనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాము ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.



వర్ధన్నపేట కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయూబ్లకు, అలాగే మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు శ్రమించి వర్ధన్నపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా అలుపెరుగని పోరాటయోధుడు ఏవి రాజు సంస్మరణ సభ




తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 16: ఎర్రగడ్డ నేతాజీ నగర్‌లో అలుపెరుగని కార్మిక పోరాట యోధుడు, మీటర్ ఫ్యాక్టరీ కార్మిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ ఏవి రాజు సంస్మరణ సభ సోమవారం రోజు ఘనంగా జరిగింది.కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ సభ భావోద్వేగ వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృపేందర్ మాట్లాడుతూ, "ఏవి రాజు కేవలం ఒక యూనియన్ నాయకుడు మాత్రమే కాదు, కార్మిక వర్గానికి అండగా నిలిచిన నిజాయితీ పరుడు. మీటర్ ఫ్యాక్టరీలో సాధారణ కార్మికుడిగా ప్రారంభించి యూనియన్ సెక్రటరీగా ఎదిగి, న్యాయం కోసం నిర్భయంగా పోరాడిన నాయకుడు" అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు.ఆర్. సాంబశివరావు, కె.ఎన్. రాజన్న మాట్లాడుతూ ఏవి రాజు నిజాయితీకి నిలువుటద్దమని, కార్మికుల హక్కుల కోసం ఏ ఒత్తిడికీ లొంగకుండా పోరాడిన అరుదైన నాయకుడని గుర్తుచేశారు. మీటర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు.కార్మికుల కోసం దిగవంతంగా నిలిచిన నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి విధానాలకు వ్యతిరేకంగా, అలాగే బిర్లా పెట్టుబడిదారుల అన్యాయ విధానాలకు ఎదురు నిలిచి పోరాడిన ధైర్యసాహసాల నాయకుడిగా ఏవి రాజు ని పలువురు స్మరించారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం అని అభిప్రాయపడ్డారు.ఈ సభలో టి. సాయి శేషగిరిరావు, రాపర్తి అశోక్, జి. కిరణ్, కె. అజయ్ బాబు, కె. యాదగిరి, ఎండి అసిఫ్ తదితర నాయకులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఏవి రాజు కుమారుడు శ్రీకాంత్ రాజు భావోద్వేగంతో మాట్లాడుతూ, తన తండ్రి కార్మికుల కోసం చేసిన త్యాగాలను వివరించారు.మీటర్ ఫ్యాక్టరీలో ఆయనతో కలిసి పనిచేసిన




సహచరులు, నాయకులు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.సుమారు 200 మంది కార్మికులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.సభ చివర్లో "ఏవి రాజు ఆశయ సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం" అని పిలుపునిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.అలుపెరుగని పోరాటయోధుడైన కామ్రేడ్ ఏవి రాజు సేవలు కార్మిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని సభ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

# ఈ నెల 14 న తెలుగుగళం కథనం ప్రచురణ

## "స్పందించిన ముఖ్యమంత్రి"

### మైనారిటీ యువ మహిళకు దక్కిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం"


తెలుగుగళం
5
చైర్మన్ పీఠం మైనారిటీలకు దక్కేనా!



సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి 16(తెలుగుగళం) న్యూస్: ఈ నెల 11 న ప్రతిష్ఠాత్మకశీగా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పోరులో ఖమ్మంజిల్లా సత్తుపల్లి పురపాలక సంఘంలో ఈ నెల13 న జరిగిన కౌంటింగ్ లో 23 వార్డులకు గాను కాంగ్రెస్ 17,బి.ఆర్.ఎస్.6 వార్డులను చేజిక్కించుకున్న విషయం పాఠకులకు విదితమే.

అనంతరం సోమవారం నూతన పాలక వర్గాన్ని ఎన్నుకున్నారు.అందుకే ఈ నెల 14 న మైనార్టీలకు చైర్మన్ పీఠం దక్కేనా అని తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక RC మల్లూరు చంద్రశేఖర్ రాసిన కథనం కూడా పాఠకులకు విదితమే.దీనికి స్పందించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు పట్టణంలో 22 వార్డులో కాంగ్రెస్ నుండి కౌన్సిలర్ గా 280 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన మైనారిటీ కు చెందిన కమాల్ పాషా సతీమణి ఎండి రెహానా బేగం కు(యువ మహిళకు)సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం ఇచ్చారు.దీంతో పట్టణంలోని మైనారిటీ వర్గాలలో ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ గా నేతావత్ షిభారాణి ఎన్నిక

తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట ఫిబ్రవరి 16: వరంగల్ జిల్లా లోని వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవికి 8వ వార్డు సభ్యుడు పాలకుర్తి సారంగపాణి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ చైర్‌పర్సన్ పదవికి 5వ వార్డు సభ్యురాలు నేతావత్ షిభారాణి ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు.ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు.పటాకులు కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు.పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని నూతన చైర్మన్, వైస్ చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కొత్త పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



వైస్ చైర్మన్ నేతావత్ షిభారాణి

# కోటప్పకొండలో ఏరులై పారిన మద్యం.. ఏకంగా పోలీస్ హోంగార్డే అమ్మకాలు



ఏపీ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): "కోటప్పకొండ పరిసరాల్లో మూడు రోజుల పాటు మద్యం నిషేధం. మద్యం అమ్మొద్దు, కొనొద్దు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం." అని కదా కలెక్టర్ చెప్పింది. కానీ జరిగిందేంటి..?. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఉత్సవాల్లో మద్యం ఏరులై పారింది. అమ్మింది ఎవరో కాదు.. స్వయంగా పోలీస్ డిపార్ట్ మెంట్‌కు చెందిన హోంగార్డు కోటి. ఏకంగా టెంట్ వేసి మద్యం బాటిళ్లు ఎదురు పెట్టుకుని అధిక ధరలు అమ్ముకున్నారు. మరి అతను హోంగార్డు అన్న విషయం మర్చిపోయారో.. లేదో పోలీస్ డిపార్ట్ మెంట్ సపోర్టు చేస్తుందిలే అనుకున్నారో తెలియదు గాని.. మొత్తానికి కోటప్పకొండలో మద్యం అమ్మకాలు చేసి డబ్బు సంపాదించున్నారు. కానీ ఈ సీన్ చూసిన భక్తులు మాత్రం మొత్తం పోలీస్ డిపార్ట్ మెంట్‌పైనే విమర్శలు చేశారు. మూడు రోజుల పాటు మద్యం అమ్మొద్దని కలెక్టర్ చెప్పినా ఆ విషయాన్ని పట్టించుకోకుండా, పైగా అందరూ చూస్తారనే విజ్ఞత కూడా లేకుండా యదేచ్ఛగా సదరు హోంగార్డు మద్యం అక్రమాలు చేపట్టారు. దీంతో ఈ వీడియోలు లోకల్‌గానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సైతం వైరల్ అయ్యాయి. ఈ మేరకు ఉన్నతాధికారులు సీరియస్ అవుతున్నారట. అసలు ఆ హోంగార్డు కోటి విధులు నిర్వర్తిస్తున్నారా.. లేక మానేసి వ్యాపారం చేసుకుంటున్నారా?, వేరే ఏదైనా కారణాలతో సస్పెండ్ అయ్యాడా అనే దానిపై ఆరా తీస్తున్నారట. మరోవైపు భక్తులైతే మాత్రం సదరు హోంగార్డుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో కోటప్పకొండకు వచ్చిన త్రికోటేశ్వరస్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్న సమయంలో కొండ దగ్గరే ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడటం దారుణమని, తమ మనో భావాలను దెబ్బతీయడమేనని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సరే సదరు హోంగార్డుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోషకాలకు చెందిన సప్లిమెంట్లను తీసుకుంటున్నారా..? అయితే జాగ్రత్త..!



హెల్త్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మారిన మన ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దీంతో చాలా మంది శరీరానికి కావల్సిన పోషకాల కోసం సప్లిమెంట్స్ పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. నిద్రపోవడానికి, జుట్టు, చర్మ ఆరోగ్యానికి, ఎముకల ఆరోగ్యానికి, మానసిక స్థితి మెరుగుపడడానికి ఇలా ప్రతి దానికి సప్లిమెంట్స్ మనకు మార్కెట్ లో లభిస్తున్నాయి. వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు కూడా. ఇక సప్లిమెంట్స్ ను వైద్యుల సూచనలు లేకుండా కూడా చాలా మంది ఇష్టం వచ్చినట్టు ఉపయోగిస్తున్నారు. అయితే ఈ సప్లిమెంట్స్ ను ఎలా, ఎప్పుడు వాడుతున్నారు అనే అంశాలపై వాటిని మన శరీరం గ్రహించే విధానం, వాటి వల్ల మనకు కలిగే ఉపయోగాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వాటిని వాడే విధానం తెలియకపోవడం వల్ల వాటిని ఉపయోగించినప్పటికీ ఫలితం ఉండదని వారు చెబుతున్నారు. కనుక ఐరన్ నుండి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల వరకు వివిధ రకాల సప్లిమెంట్స్ ను ఏవిధంగా తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..

ఐరన్ సప్లిమెంట్స్ ను చాలా మంది ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని రోజూ వాడుతూ ఉంటారు. ఇలా రోజూ వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. వీటిని రెండు రోజులకు ఒకసారి వేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వారు తెలియజేస్తున్నారు. ఐరన్ సప్లిమెంట్స్ ను అతిగా తీసుకోవడం వల్ల మలబద్దకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఒమెగా 3 సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ ఇవి చేపల వాసన వస్తాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ఈ వాసన తొలగిపోవాలంటే ఈ సప్లిమెంట్స్ ను ఫ్రిజ్ లో నిల్వ చేయాలని వారు సూచిస్తున్నారు. అలాగే ఇవి వేడికి త్వరగా ఆక్సీకరణం చెందుతాయి కనుక వీటిని ఫ్రిజ్ లో నిల్వ చేయడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

ఫైబర్, విటమిన్ డి..

ఫైబర్ సప్లిమెంట్స్ ను కూడా చాలా మంది ఉపయోగిస్తారు. అయితే వీటిని వాడే వారు తగినంత నీటిని తాగడం చాలా ముఖ్యం. నీటిని ఎక్కువగా తాగకుండా ఫైబర్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల కడుపు ఉబ్బరం వచ్చే అవకాశం ఉంటుంది. కనుక 10 గ్రాముల ఫైబర్ కు 9 ఔన్సుల నీరు తాగాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకునే వారు దీనిని విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. విటమిన్ డి తీసుకుంటే క్యాల్షియంను మీ ఎముకల్లోకి, ధమనుల్లోకి పంపడానికి విటమిన్ కె2 తో కలిపి తీసుకోవాలి. అలాగే ప్రోబయోటిక్స్ తీసుకునే వారు వెంటనే యాంటీ బయాటిక్ మందులను వాడకూడదు. ప్రోబయోటిక్స్ తీసుకున్న 2 లేదా 3 గంటల తరువాత మాత్రమే యాంటీ బయాటిక్ మందులను వాడాలి. అదే విధంగా జిమ్ కి వెళ్లే వారు క్రియాటిన్ సప్లిమెంట్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం సమస్య వచ్చే అవకాశం ఉంది. కనుక వీటిని తక్కువ మోతాదులో రోజుకు రెండు సార్లు తీసుకునే ప్రయత్నం చేయాలి.

జింక్, మెగ్నీషియం..

రోగనిరోధక శక్తిని పెంచడంలో జింక్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. కానీ వీటిని ఇతర సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోవడం వల్ల శరీరం జింక్ ను ఎక్కువగా శోషించదు. జింక్ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు వీటిని క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్స్ తో కలిపి తీసుకోకపోవడం మంచిది. ఈ మధ్య కాలంలో చాలా మంది మెగ్నీషియం సప్లిమెంట్స్ ను కూడా తీసుకుంటున్నారు. నిద్ర నాణ్యతను పెంచడంలో మెగ్నీషియం పాత్ర ఎంతో ఉంది. అయితే మీరు ఎటువంటి మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకుంటున్నారు అనేది ముఖ్యం. నిద్ర కోసం ఈ సప్లిమెంట్స్ ను తీసుకునే వారు మెగ్నీషియం గ్లైసినేట్ ను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఈ విధంగా సప్లిమెంట్స్ ను తీసుకునే విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, వీటిని తీసుకునే సరైన విధానం తెలియకపోతే మనం అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు సలహా ఇస్తున్నారు. అయితే సప్లిమెంట్స్ ఏవైనా సరే వైద్య సలహా మేరకు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. సొంత వైద్యం పనికిరాదు. లేదంటే అనేక అనారోగ్య సమస్యలు లేదా దుష్ప్రభావాల బారిన పడాల్సి వస్తుంది.

# కాకర ఆకులతోనూ అనేక లాభాలు.. తరచూ తీసుకోవడం మరిచిపోవద్దు



హెల్త్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): చేదుగా ఉండే కాకరకాయలను కూడా మనం ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటాం. ఇతర కూరగాయల లాగా కాకరకాయలు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం కాకరకాయలే కాకుండా కాకరకాయ ఆకులు కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని మీకు తెలుసా.. కాకరకాయల లాగా కాకర ఆకులు కూడా అనేక పోషకాలను, యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. సాంప్రదాయ వైద్యంలో వీటిని అనేక సమస్యలకు నివారణగా ఉపయోగిస్తారు. కాకర ఆకుల్లో విటమిన్ ఎ, సి, ఫోలేట్, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహంతో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి.

జీర్ణ సమస్యలకు..

ఈ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. కాకర ఆకుల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాం. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని పెంచడంలో ఎంతో సహాయపడతాయి. ఈ ఆకుల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా బరువు తగ్గడంలో కూడా ఇవి మనకు దోహదపడతాయి. కాకర ఆకులు కాలేయ పనితీరుకు కూడా మద్దతును ఇస్తాయి. శరీరం నుండి వ్యర్థాలను తొలగించడంలో కాలేయానికి ఇవి మద్దతును ఇస్తాయి. తద్వారా శరీర మొత్తం ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి ఎంతో దోహదం చేస్తాయి.

ఇలా తీసుకోవచ్చు..

ఇలా అనేక రకాలుగా కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులతో నేరుగా జ్యూస్ చేసి అందులో నిమ్మరసం కలిపి తీసుకోవచ్చు. అలాగే అరటిపండ్లు, ఆపిల్ పండ్లు వంటి వాటితో కలిపి స్మూతీగా చేసి తీసుకోవచ్చు. కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ మధుమేహం ఉన్న వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ ఆకులను తీసుకునే ముందు చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలి. ఎందుకంటే కాకరఆకులు చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గిస్తాయి. ఇవి డయాబెటిస్ మందులతో కలిసినప్పుడు చక్కెర స్థాయిలు మరింత తగ్గి హైపోగ్లైసీమియాకు దారి తీసే అవకాశం ఉంది. కనుక వీటిని తీసుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# గాయంతో హేజిల్‌వుడ్ దూరం.. జట్టులోకి స్టీవ్ స్మిత్ ఎంట్రీ



స్పోర్ట్స్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 ప్రపంచకప్-2026 లో భాగంగా మరికొన్ని గంటల్లో శ్రీలంక తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టులో పెను మార్పు చోటుచేసుకుంది. ఆ జట్టు ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరం కాగా, అతడి స్థానంలో బ్యాటర్ స్టీవ్ స్మిత్‌ను జట్టులోకి తీసుకున్నట్లుగా ఐసీసీ టెక్నికల్ కమిటీ ధృవీకరించింది. కొంతకాలంగా కాలి గాయంతో బాధపడుతున్న హేజిల్‌వుడ్, ఈ మెగా టోర్నీ నాటికి కోలుకుంటాడని సెలెక్టర్లు భావించారు. అయితే, కోలుకోవడానికి మరింత సమయం పట్టేలా ఉండటంతో వైద్య బృందం సూచన మేరకు అతనిని టోర్నీ నుంచి తప్పుకున్నాడు.

అయితే, పేసర్ స్థానంలో స్పెషలిస్ట్ బ్యాటర్‌ను ఎంపిక చేయడం అందరినీ ఆశ్చర్యపరిచినా, దీని వెనుక బలమైన కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు కెప్టెన్ మిచెల్ మార్ష్, ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ చిన్నపాటి గాయాలతో ఇబ్బంది పడుతుండటంతో బ్యాటింగ్ విభాగాన్ని పటిష్టం చేసేందుకు స్మిత్‌ను ఎంపిక చేశారు. మరోవైపు శ్రీలంకలోని పిచ్‌లు స్పిన్‌కు అనుకూలిస్తుండటం.. హసరంగ, తీక్షణ వంటి స్పిన్నర్లను ఎదుర్కోవడంలో స్మిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరమని భావించి అతడి వైపు మొగ్గు చూపారు. అదేవిధంగా ఇటీవల బిగ్ బాష్ లీగ్‌లో స్మిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటం కూడా అతడి ఎంపికకు కలిసొచ్చింది. జింబాబ్వే చేతిలో అనూహ్య ఓటమి తర్వాత ఆస్ట్రేలియాకు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. సెమీస్ రేసులో నిలవాలంటే శ్రీలంకపై తప్పక గెలవాల్సిన పరిస్థితి నెలకొంది.

# వ్యూస్‌లో ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ సరికొత్త రికార్డు



స్పోర్ట్స్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ లో ఇండియా - పాకిస్తాన్ మధ్య జరిగిన హై ఓల్టేజ్ మ్యాచ్.. ఈసారి డిజిటల్ వేదికలపై కూడా కొత్త రికార్డును నమోదుచేసింది. భారీ వ్యూయర్ షిప్ సాధించి.. గత రికార్డులను బ్రేక్ చేసింది. తాజాగా వచ్చిన లెక్కల ప్రకారం.. జియో హాట్ స్టార్ యాప్, వెబ్ సైట్లో ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ ను 454 మిలియన్ల మంది.. అంటే 45.4 కోట్ల మంది వీక్షించారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ టీవీల ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులు ఈ బ్లాక్‌బస్టర్ పోరును ప్రత్యక్షంగా వీక్షించడం ఈ దాయాదుల పోరుకు ఉన్న ఆదరణను మరోసారి నిరూపించింది. అంతకుముందు ఫిబ్రవరి 7, 2026న అమెరికాతో జరిగిన మ్యాచ్‌కు 260 మిలియన్ల వ్యూస్ రాగా, నమీబియాతో జరిగిన పోరుకు 240 మిలియన్ల వ్యూస్ లభించాయి. అయితే, పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ సాధించిన గణాంకాలతో పోలిస్తే ఇవి చాలా తక్కువ.

మూడో స్థానానికి పడిపోయిన పాక్

కొలంబో వేదికగా ఫిబ్రవరి 15, 2026న జరిగిన గ్రూప్- ఏ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కేవలం 40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేసి టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ .. భారత బౌలర్ల ధాటికి 18 ఓవర్లలోనే 114 పరుగులకు ఆలౌట్ అయింది. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తిలతో కూడిన భారత బౌలింగ్ విభాగం పాక్ బ్యాటర్లను కట్టడి చేసింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లు సాధించిన భారత్.. ఈ టోర్నమెంట్‌లో సూపర్-8 దశకు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, పాకిస్తాన్ మూడో స్థానానికి పడిపోయింది. తదుపరి దశకు చేరుకోవాలంటే పాకిస్థాన్ తన తర్వాతి మ్యాచ్‌లో నమీబియాపై తప్పక గెలవాల్సిన పరిస్థితి నెలకొంది.

# “నో షేక్ హ్యాండ్” రూల్ బ్రేక్ చేసిన రోహిత్.. వేటు తప్పదా??



స్పోర్ట్స్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ లో భాగంగా ఆదివారం జరిగిన భారత్-పాకిస్తాన్ మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. భారత బ్యాటర్లు ఇటు బ్యాటింగ్ లోనూ అటు బౌలింగ్ లోనూ అదరగొట్టారు. అయితే ముందుగా అందిన బీసీసీఐ ఆదేశాల ప్రకారం.. భారత క్రికెటర్లు ఎవరూ మ్యాచ్ కి ముందు గాని మ్యాచ్ అనంతరం గాని పాక్ ఆటగాళ్లతో కరచలనం చేయలేదు. కశ్మీర్లోని పహల్గామ్ ఉగ్ర దాడి అనంతరం పాకిస్తాన్ ను అన్ని రంగాల్లో దూరం పెట్టింది భారత్. ఈ క్రమంలో క్రికెట్లో కూడా పాకిస్తాన్ ను ఆల్ మోస్ట్ బాయ్ కాట్ చేసింది. అయితే నిన్న జరిగిన మ్యాచ్ లో ఆటగాళ్లంతా నో షేక్ హ్యాండ్ రూల్ ను స్ట్రిక్ట్ గా ఫాలో అయ్యారు. కనీసం ఈ కెప్టెన్లు సూర్యకుమార్ యాదవ్, సల్మాన్ అలీ ఆఘా కూడా హ్యాండ్‌షేక్ చేసుకోలేదు. కానీ భారత క్రికెట్ సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ మాత్రం నో షేక్ హ్యాండ్ రూల్ ను బ్రేక్ చేయడం అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

పాక్ ఆటగాడితో హగ్.. చర్యలు తప్పవా?

మ్యాచ్ ఆరంభానికి ముందు రోహిత్ పాక్ మాజీ ఆటగాడు వసీం అక్రమ్ తో నవ్వుతూ మాట్లాడుతూ.. హగ్ చేసుకొని, షేక్ హ్యాండ్ ఇచ్చాడు. బీసీసీఐ రూల్స్ ప్రకారం భారత ఆటగాళ్ళు ఎవరూ పాక్ ప్లేయర్స్ కు దూరంగా ఉండటమే కాదు కనీసం కరచాలనం కూడా చేయకూడదు. ఈ క్రమంలో రోహిత్ చేసిన పనిపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రూల్ బ్రేక్ చేసినందుకు రోహిత్ ను భారత క్రికెట్ నుంచి తప్పిస్తారనే టాక్ కూడా జోరుగా నడుస్తోంది. మరి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

రోహిత్ కు నో రూల్స్.. కారణం ఇదే

అయితే మరోకోణంలో రోహిత్ శర్మ భారత ఆటగాడిగా మాత్రమే కాకుండా గత ఎడిషన్ ఛాంపియన్ గా ఐసీసీ బ్రాండ్ అంబాసిడర్ గా కూడా మ్యాచ్ కు హాజరయ్యారు. ఐసీసీ బ్రాండ్ అంబాసిడర్ హోదాలో బ్రాడ్ క్యాస్టర్లు, మాజీ ఆటగాళ్లు, అన్ని దేశాల జట్లతో మాట్లాడాల్సి, కరచాలనం చేయాల్సి ఉంటుంది. అంతేకాదు రోహిత్ ు20 జట్టులో ప్లేయర్ కూడా కాదు. కాబట్టి ఈ వ్యవహారాన్ని బీసీసీఐ స్పోర్టివ్ గానే తీసుకుంటుందని కూడా చెబుతున్నవారు లేకపోలేదు.

స్పోర్టీవ్ గా చూడాలా?: మొత్తానికి రోహిత్ కావాలని పాక్ ఆటగాళ్లను కలిసి హగ్ చేసుకోవడం, షేక్ హ్యాండ్ చేసుకోలేదని తెలుస్తున్నా.. చాలామంది మాత్రం ఈ విషయాన్ని డైజెస్ట్ చేసుకోవడం లేదని అనిపిస్తోంది. భారత జట్టు దాయాది దేశం పాకిస్తాన్ పై పూర్తి ఆధిపత్యం చూపి విజయాన్ని చూపించిందని జాతీయ మీడియా ప్రశంసిస్తుండగా.. మరోవైపు రోహిత్ - అక్రమ్ హగ్ కూడా వైరల్ అవుతోంది.

# పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించిన భారత్.. ఆఫ్ఘనిస్తాన్, బలుచిస్తాన్ ప్రజల సంబరాలు




స్పోర్ట్స్ న్యూస్, 16 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై భారత్ ఘనవిజయం సాధించింది. ఈ ఉత్సాహం కేవలం భారత సరిహద్దులకే పరిమితం కాకుండా పొరుగు దేశాల్లోనూ పెను సంచలనం సృష్టించింది. ముఖ్యంగా పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రాంతంతో పాటు ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి భారత విజయాన్ని తమ సొంత గెలుపుగా భావిస్తూ సంబరాలు జరుపుకున్నారు. భారత్ గెలవగానే అక్కడ బాణసంచా కాల్చుతూ, పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ స్థానిక ప్రజలు చేసిన సందడికి సంబంధించిన వార్తలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ వేడుకలు కేవలం క్రీడాభిమానాన్ని మాత్రమే కాకుండా, పాకిస్తాన్‌లోని ప్రస్తుత పరిస్థితులను, ఆ దేశంపై అక్కడి ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ప్రతిబింబించాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బలూచ్ ప్రజలు తమపై జరుగుతున్న అణచివేతకు నిరసనగా, పాకిస్తాన్ ఓటమిని ఒక పండుగలా జరుపుకోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అలాగే ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు కూడా భారత్‌తో ఉన్న తమ స్నేహపూర్వక బంధాన్ని చాటుకుంటూ భారత్ సాధించిన ఈ విజయాన్ని ఘనంగా వేడుక చేసుకున్నారు.

# సినిమా న్యూస్



## బాలీవుడ్‌లో రష్మిక కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్..!


నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. హోమీ అడజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మిక, షాహిద్ ప్రేమికులుగా సందడి చేయబోతున్నారు. అయితే, ఈ సినిమా విడుదల కాకముందే వీరిద్దరి కాంబినేషన్‌లో మరో కొత్త ప్రాజెక్ట్ ఖరారైందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

ఇంకా పేరు ఖరారు కాని ఈ సినిమాలో రష్మిక, షాహిద్ భార్యాభర్తలుగా కనిపించబోతున్నారట. ఇది ఒక 'సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ' డ్రామా అని సమాచారం. వైవాహిక జీవితంలో వచ్చే ఇబ్బందులకు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ తోడైతే ఎలా ఉంటుందనేది ఈ సినిమా కథాంశం అని తెలుస్తోంది. 'బదాయి హో', 'మైదాన్' వంటి సినిమాలతో తన మార్క్ చూపించిన దర్శకుడు అమిత్ శర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభం కానుందని బాలీవుడ్ వర్గాల సమాచారం.

## షూటింగులో ప్రభాస్ కి గాయం

టాలీవుడ్ అగ్ర హీరో ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కృష్ణంరాజు వారసత్వాన్ని అందుపుచ్చుకొని ఇండస్ట్రీని దున్నేస్తున్నాడు ప్రభాస్. అయితే అలాంటి ప్రభాస్ అభిమానులకు ఊహించని ఎదురుదెబ్బ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్ అగ్ర హీరో ప్రభాస్ తాజాగా గాయపడినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఫౌజీ మూవీ షూటింగ్ లో ప్రభాస్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ప్రభాస్ కు గాయమైనట్లు చెబుతున్నారు.

సంక్రాంతి కానుకగా రాజా సాబ్ సినిమాతో మెరిసిన ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ లో భాగంగా హార్స్ రైడ్ చేశారట. ఈ తరుణంలోనే ప్రభాస్ కు గాయం అయినట్లు సినీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. హార్స్ రైడ్ చేస్తుండగా ప్రభాస్ కింద పడిపోయారట. దీంతో అతని చేతులకు గాయాలైనట్లు సమాచారం. అనంతరం అలర్ట్ అయిన చిత్ర బృంద సభ్యులు వెంటనే, ప్రభాస్ కు ప్రథమ చికిత్స అందించారట. అయితే గాయాలు పెద్దవి కాకపోవడంతో ఒకటి లేదా రెండు రోజుల పాటు ప్రభాస్ రెస్ట్ తీసుకోవాలని వైద్యులు చెప్పినట్లు సమాచారం. దీంతో ఎప్పటి లాగే రెండు రోజుల్లో ప్రభాస్ షూటింగులో పాల్గొంటారని టాక్ నడుస్తోంది. కాగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ ఫౌజీ సినిమా వస్తోంది. స్పిరిట్ కంటే ముందే ఈ ఫౌజీ రానుంది. అందుకే ప్రభాస్ దూకుడుగా షూటింగ్ లో పాల్గొంటున్నారు.






### చివరి నిమిషంలో

## హే భగవాన్' టైటిల్ మార్పు

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో సుహాస్, శివాని నాగరం జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'హే భగవాన్' విడుదలకు సిద్ధమైంది. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుండి ఊహించని షాక్ తగిలింది. మొదట ఈ చిత్రానికి 'హే భగవాన్!' అనే టైటిల్‌ను ఖరారు చేసి ప్రమోషన్లు కూడా పూర్తి చేశారు. కానీ, సెన్సార్ బోర్డు ఈ టైటిల్‌పై అభ్యంతరం వ్యక్తం చేయడంతో మేకర్స్ చివరి నిమిషంలో పేరు మార్చక తప్పలేదు. సెన్సార్ బోర్డు నిబంధనల ప్రకారం.. దైవ నామాలను లేదా భక్తికి సంబంధించిన పదాలను వినోదం కోసం వాడటంపై కొన్ని ఆంక్షలు ఉన్నాయి. అందుకే. 'హే భగవాన్' అనే పేరు మార్చకపోతే సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ ఇస్తామని బోర్డు తేల్చి చెప్పడంతో, చిత్ర యూనిట్ వెనక్కి తగ్గి టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చింది. ఈ విషయాన్ని మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది.

కేవలం నాలుగు రోజుల ముందే ఇలా టైటిల్ మారడం సినిమా ప్రమోషన్లపై కొంత ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ మూవీ మేకర్స్ యూ/ఏ సర్టిఫికెట్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులు షాక్ అవుతున్నారు. కాగా.. గోపి అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో వీకే నరేష్, యాంకర్ స్రవంతి, అన్నపూర్ణమ్మ కీలక పాత్రల్లో నటించారు. తండ్రీకొడుకుల మధ్య సాగే ఒక విభిన్నమైన కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 20న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. అయితే ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల ఇలాంటి సమస్యలు టాలీవుడ్‌లో ఎక్కువయ్యాయి. సంతోష్ శోభన్ నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' టైటిల్ మార్చకపోవడం వల్ల ఆ సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ ఇచ్చారు. గత నెలలో 'వానర' అనే సినిమా పేరును కూడా 'వనవీర'గా మార్చాల్సి వచ్చింది.






## ఆ వీడియో నా జీవితాన్నే మార్చేసింది

సినిమా ఇండస్ట్రీలోకి కొంతమంది కుటుంబ అంగీకారంతో వస్తే, మరి కొంతమంది మాత్రం సినిమాపై ప్యాషన్ ఉండి, కుటుంబం దానిని వ్యతిరేకించిన వారి నుండి దూరమై పరిశ్రమలోకి వస్తుంటారు. కుటుంబానికి ఇష్టం లేకపోయినా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ప్రస్తుతం తనకంటూ ఒక గుర్తింపు ఏర్పరచుకున్న ముద్దుగుమ్మలలో ఇనయా సుల్తానా ఒకరు. ఈ బ్యూటీ తెలుగు బిగ్ బాస్ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసింది. దీని ద్వారా ఈ నటి బుల్లితెర ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఆ తర్వాత ఈమె పలు టీవీ షోలలో కూడా పార్టిసిపేట్ చేసింది. అలాగే కొన్ని సినిమాల్లో కూడా నటించింది.

తాజాగా ఇనయా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈ నటి తనకు ఒక వీడియో ద్వారా అనేక కష్టాలు ఎదురయ్యాయని, ఆఖరికి దానివల్ల కుటుంబం మొత్తానికే దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేసింది. తాజాగా ఇనయా సుల్తానా మాట్లాడుతూ... "నేను పుట్టినరోజు వేడుకల్లో రామ్ గోపాల్ వర్మ గారితో కలిసి డాన్స్ చేశాను. ఆ వీడియో అంతలా వైరల్ అవుతుందని నేను అనుకోలేదు. తీరా చూస్తే ఆ తర్వాత ఆ వీడియో చాలా వైరల్ గా మారింది. దాని ప్రభావం నాపై చాలా గట్టిగా పడింది. వీడియో వైరల్ అయిన తర్వాత నా కుటుంబం నన్ను దూరం పెట్టింది.

ఆ తర్వాత నా కుటుంబం మాత్రమే కాకుండా నా బంధువులు కూడా నన్ను దూరం పెట్టడం మొదలుపెట్టారు" అని ఆమె చెప్పింది. అలాగే నేను సినిమాల్లోకి రావడం మొదటి నుండి మా కుటుంబానికి ఇష్టం లేదు. అయినా కూడా నేను ఇండస్ట్రీ లోకి రావాలనుకున్నాను. దానితో నేను కేవలం 100 రూపాయలతో ఇంట్లో నుండి బయటకు వచ్చేసాను. హాస్టల్ ఫీజుల కోసం, ఖర్చుల కోసం చిన్న చిన్న పాత్రల్లో నటించాను. కాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొని ఎన్నో అవకాశాలను వదులుకున్నాను. ప్రస్తుతం ఎలాంటి కమిట్మెంట్లు లేకుండా మంచి అవకాశాలను అందుకుంటున్నాను. నిజాయితీగా సినిమా ఇండస్ట్రీలో ఎదుగుతున్నందుకు ఆనందంగా ఉంది అని ఇనయా సుల్తానా చెప్పుకొచ్చింది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.